RNI: TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 పేజీలు : 6 గురువారం 22 ఆగస్టు 2024

Digital Edition

## ఎమ్మెల్సీగా బొత్స సత్యనారాయణ ప్రమాణ స్వీకారోత్సవం



**మన సాక్షి గొంతుక డెస్క్**

వైఎస్సార్సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీగా ప్రమాణం చేశారు. మండలి చైర్మన్ కొయ్యే మోషేన్రాజు తన చాంబర్లో బొత్సతో ప్రమాణం చేయించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు"మండలి సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషంగా ఉంది. మా అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి నమ్మకం పెట్టి నాకు ఈ అవకాశం ఇచ్చారు. శాసనసభ, శాసన మండలి లో ప్రజల కోసం నిలబడతాం. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చెయ్యాలి. మేము ప్రజల గొంతుక గా సభలో వ్యవహరిస్తాం. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించినప్పుడు ఢిల్లీ వెళ్లి నిరసన తెలిపాం. రాష్ట్రంలో జరుగుతున్న దమన కాండ ను దేశానికి చాటి చెప్పారు. తప్పు చేస్తే ఎవరికైనా శిక్ష పడాలి. కేసులు పెడుతున్నారు..పెట్టుకొనివ్వండి. ప్రభుత్వం లో వాళ్లే ఉన్నారు కదా. విచారణలు ఏం చేస్తారో వాళ్ళ ఇష్టం" అని అన్నారాయన.పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారాయన. ఈ సందర్భంగా విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికైన బొత్సను జగన్ అభినందించారు. జగన్ ని కలిసిన వారిలో మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు పలువురు ఉన్నారు.విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బొత్స ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. కూటమి కుట్రలు చేసి అభ్యర్థిని నిలబెడదామని భావించినప్పటికీ.. వైఎస్సార్సీపీకి సంపూర్ణ మద్దతు ఉండడం.. ఆ పార్టీ అధినేత జగన్ దిశానిర్దేశంతో ఆ పార్టీనేతలంతా ఏకతాటిపై నిలబడి బొత్సను గెలిపించుకున్నారు.మూడేళ్లపాటు బొత్స ఎమ్మెల్సీగా కొనసాగనున్నారు.

## రుణమాఫీ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దు

**మన సాక్షి గొంతుక డెస్క్**



రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అప్పుల్లో ఉన్నా రూ.2లక్షలవరకు రుణమాఫీ చేస్తున్నామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటి వరకు 22 లక్షల రైతు ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమ చేశామని చెప్పారు. ఆధార్, బ్యాంకు ఖాతాల్లో తప్పులున్న వారికి మాత్రమే రుణమాఫీ ఆగిందన్నారు. వాటిని సరిదిద్ది రుణమాఫీ చేయాలని అధికారులను ఆశించామని చెప్పారు. రుణమాఫీ పొందలేని రైతులు.. వ్యవసాయాధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు వేదికలు, మండల ఆఫీసుల్లో అధికారులను పెట్టి వివరాలు తీసుకుంటామని తెలిపారు. బుధవారం ఖమ్మంలో ఆయన మీడియాతో మాట్లాడారు.రైతుల గురించి ఏమాత్రం పట్టించుకోని, పదేళ్ల పాటు రైతుల్ని మోసం చేసిన పార్టీ మొసలి కన్నీరు కారుస్తోంది. నల్ల చట్టాలు తెచ్చి రైతులను ఇబ్బంది పెట్టిన పార్టీ కూడా మాట్లాడుతోంది. అసత్యాలు చెప్పి రైతుల్లో ఆందోళన పెంచాలని చూస్తున్నారు.రుణమాఫీపై ఎలాంటి ఆంక్షలు విధించలేదు. బ్యాంకులు, అధికారులు ఏమైనా తప్పు చేస్తే.. వాటిని సరిదిద్దే ప్రక్రియ కొనసాగుతోంది. 41,78,892 మంది రైతులు రుణాలు తీసుకున్నారని బ్యాంకులు చెప్పాయి. వారి బకాయిలు రూ.31వేల కోట్లు ఉన్నాయి. చిన్న, సన్నకారు రైతులకు ఎక్కువగా రూ.2లక్షలలోపు రుణాలే ఉన్నాయి. రుణమాఫీ విషయంలో రైతులు ఆందోళన చెందకుండా వ్యవసాయ పనులు చూసుకోవాలి" అని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.

## ఆర్ఆర్ఆర్ ప్రగతిపై ఉన్నతస్థాయి సమీక్ష

**మన సాక్షి గొంతుక డెస్క్**



తెలంగాణ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా చేపట్టిన రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం భూసేకరణ పనుల్లో వేగం పెంచాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పనుల పురోగతిపై ముఖ్యమంత్రి గారు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు.

భూములిచ్చే రైతులకు న్యాయం చేస్తూ ఆర్ఆర్ఆర్ భూసేకరణ పూర్తి పారదర్శకంగా జరగాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ నిర్మాణ పనుల్లో పురోగతిపై సంబంధిత కలెక్టర్లు ఇకపై రోజూవారిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించాలని సీఎం పేర్కొన్నారు.అర్బన్ తెలంగాణ, రూరల్ తెలంగాణ సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ఔటర్ రింగ్ రోడ్డు ఓ ఆర్ ఆర్ రీజినల్ రింగ్ రోడ్డు ఆర్ఆర్ఆర్ మధ్య అనుసంధానానికి అనువుగా రహదారుల ప్రణాళికలు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రధాన రహదారులకు అనుసంధానం చేసే ప్రదేశాలను ముందుగానే గుర్తించి నిరంతరం సాఫీగా ప్రయాణాలు సాగేందుకు వీలుగా నిర్మాణాలు ఉండాలని సీఎం అన్నారు. భవిష్యత్తు అవసరాలే ప్రాతిపదికగా ఆర్ఆర్ఆర్ అలైన్మెంట్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు కానున్న వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలకు ఉపయోగకరంగా ఈ రోడ్ల ప్రణాళికలు ఉండాలని స్పష్టం చేశారు. ఆర్ఆర్ఆర్ కింద ఉత్తర భాగం సంగారెడ్డి %-% భువనగిరి %-% చౌటుప్పల్ మార్గంలో భూసేకరణ దాదాపుగా పూర్తి కాగా, ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగంలోని (చౌటుప్పల్-ఆమన్గల్ -షాద్ నగర్ -సంగారెడ్డి (189.20 కి.మీ.)మార్గానికి సంబంధించి భూ సేకరణ,అలైన్మెంట్ అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆ సూచనలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో పర్యటించి సమగ్ర నివేదిక తయారు చేసి త్వరగా అందజేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ విషయంలో ఏవైనా సాంకేతిక సమస్యలుంటే వెంటనే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని సీఎం చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తప్పు జరిగితే కూల్చివేతకు దగ్గరుండి సహకరిస్తా"



**మన సాక్షి గొంతుక డెస్క్**

అక్రమ నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటే తనకు ఏ ఇబ్బందీ లేదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తన పేరుమీద ఎలాంటి ఫాంహౌస్ లేదని చెప్పారు. తెలంగాణ భవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తప్పు తాను చేసినా, కాంగ్రెస్ వాళ్లు చేసిన చర్యలు తీసుకోవాల్సిందేనన్నారు. "నా మిత్రుడికి ఉన్న ఫాంహౌస్ ను లీజుకు తీసుకున్నా. తప్పు ఉండి కూల్చివేస్తే నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. ఎఫ్టీఎల్, బఫర్జోన్లో ఉంటే నేనే కూల్చివేయిస్తా. మంచి జరుగుతున్నప్పుడు అందరం ఆహ్వానించాల్సిందే. మంత్రులు, కాంగ్రెస్ నేతలు కట్టిన ఫాంహౌస్లు చూపిస్తా. మంత్రి పొంగులేటి, నేతలు కేవీపీ, పట్నం మహేందర్రెడ్డి, సుఖేందర్రెడ్డికి ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్నాయి. సీఎం రేవంతు కూడా ఫాంహౌస్ ఉంది. తప్పు జరిగితే కూల్చివేతకు దగ్గరుండి సహకరిస్తా" అని కేటీఆర్ అన్నారు.

## వైద్యురాలి హత్యాచార ఘటనపై సీబీఐ త్వరితగతిని దర్యాప్తు చెయ్యాలి

**క్రికెట్ లెజెండ్ సౌరవ్ గంగూలీ**



**మన సాక్షి గొంతుక డెస్క్**

కోల్కతా వైద్యురాలి హత్యాచార ఘటన భారతీయుల హృదయాలను కలిచివేస్తోంది. ఆస్పత్రిలో అత్యంత క్రూరంగా వైద్యురాలు హత్యాచారానికి గురి కావడంతో మానవత్వం ఉన్న ప్రతివారి హృదయాలను చలింపచేస్తోంది. ఇప్పటికే వైద్యులు, నర్సులు, మహిళా సంఘాలు, రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తున్నారు. సినీ, రాజకీయ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఇక తాజాగా క్రికెట్ లెజెండ్ సౌరవ్ గంగూలీ దంపతులైతే ఏకంగా ప్రత్యక్ష నిరసనల్లో పాల్గొని న్యాయం కోసం గొంతెత్తారు. బుధవారం వైద్యుల చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో పాల్గొని.. వైద్యురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గంగూలీ మీడియాతో మాట్లాడారు.. కోల్కతా వైద్యురాలి హత్యాచార ఘటనపై సీబీఐ త్వరితగతిని దర్యాప్తు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో ఈ మధ్య ఇలాంటి కేసులు భయంకరంగా జరుగుతున్నాయని వాపోయారు. బాధితురాలికి న్యాయం జరగాలి.. ఆమె కుటుంబానికి న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో గంగూలీతో పాటు భార్య డోనా గంగూలీ కూడా వెంట నడిచారు.

## హైడ్రా కూల్చివేతలపై కిషన్ రెడ్డి ఫైర్

**మనసాక్షి గొంతుక డెస్క్**



హైడ్రాపై కేంద్రమంత్రి కిషన్రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. అది హైడ్రానా?.. హైడ్రామానా? అంటూ దుయ్యబట్టారు. అప్పుడు అనుమతులు ఇచ్చి.. ఇప్పుడు కూల్చివేతలు ఏంటని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఏ ప్రభుత్వమైనా స్థలాలను కాపాడాలి.. కానీ, కూల్చివేతలు సరికాదన్నారు. రియల్టర్లను కాంగ్రెస్ ప్రభుత్వం బెదిరిస్తోందని కిషన్ రెడ్డి ఫైరయ్యారు.

కాగా.. హైదారాబాద్ లో అక్రమ కట్టడాలపై నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా ఏర్పాటు చేసింది. దీంతో నగరంలోని బఫర్ జోన్ లోని అక్రమ కట్టడాలను హైడ్రా నిర్ధాక్షణంగా కూల్చివేస్తోంది. ఈ క్రమంలో కేటీఆర్ జన్వాడ ఫామ్ హౌస్ ను కూడా హైడ్రా కూల్చివేసేందుకు సిద్ధమవ్వగా.. ప్రదీప్రెడ్డి హైకోర్టును ఆశ్రయించాడు.

ఫామ్ హౌస్ ను కూల్చివేయొద్దని పిటిషన్ లో కోరాడు. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. హైడ్రా కూల్చివేతలపై వివరాలు అందజేయాలని ప్రభుత్వ లాయర్ ఆదేశించారు. డాక్యుమెంట్లన పరిశీలించి.. నిబంధనల ప్రకారమే హైడ్రా నడుచుకోవాలని సూచించింది. రేపటివరకు కూల్చివేతలు చేపట్టవద్దని ఆదేశించింది.

# ఎస్సీ, ఎస్టీలను క్రిమిలేయర్ (సంపన్న శ్రేణి) లోకి తీసుకురావాలనడం రాజ్యాంగ వ్యతిరేకం

షాద్ నగర్ బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్

భారత్ బంద్ కు బీఎస్పీ మద్దతు

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో ఎస్సీ ఎస్టీలలో క్రిమిలేయర్ తీసుకురావాలనడం రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని షాద్ నగర్ బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు న్యాయవాది దొడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. నేడు జరుగుతున్న భారత్ బంద్ కు బీఎస్పీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలోని మనువాద అగ్రకుల పార్టీలన్నీ వారి అధికారాన్ని సుస్థిరం చేసుకునేందుకు ఎస్సీ-ఎస్టీలను విభజించి బలహీనపరిచేందుకు జరిగిన కుట్రలో భాగమే ఎస్సీ ఎస్సీ ఎస్టీలకు క్రిమిలేయర్ ప్రస్తావన అని ఆరోపించారు. ఆర్టికల్ 341కి విరుద్ధంగా రిజర్వేషన్లు రాజకీయ ప్రమేయానికి వీలు కల్పిస్తూ రాష్ట్రాలకు అధికారం కల్పించిందని విమర్శించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని దీనిపై అప్పీల్ చేస్తామన్నారు. భారత్ బంద్కు అన్ని వర్గాలు సహకరించాలని దొడ్డి శ్రీనివాస్ కోరారు..

# ఎస్సీ వర్గీకరణ ను వ్యతిరేకించడం అంటే సుప్రీంకోర్టు తీర్పు ను ధిక్కరించడమే

వర్గీకరణ తో ఎస్సీ సామాజికవర్గం లోని అన్ని కులాలకు సమన్యాయం

బీఎస్పీ పార్టీ తగిన మూల్యం చెల్లించుకుంటుంది

యెంకనోళ్ళ వెంకటేష్" బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఈ రోజు కొన్ని కుల సంఘాలు భారత్ బంద్ కు పిలుపు ఇవ్వడం వాటికి మద్దతు తెలిపిన బీఎస్పీ పార్టీకి ఇది పూర్తిగా అత్యున్నత న్యాయస్థానం అయినా సుప్రీం కోర్ట్ తీర్పును వ్యతిరేకించడం అనిఎస్సీ వర్గీకరణ తో ఎవరికి నష్టం జరగదు అని వర్గీకరణ తో ఎస్సీ సామాజిక వర్గంలోని అన్ని ఉప కులాలకు సమన్యాయం జరుగుతుందని దీన్ని కొన్ని కుల సంఘాలు వారి రాజకీయ స్వలాభం కోసం పక్కతోవ పట్టిస్తున్నారని పేర్కొన్నారుబహుజనుల పార్టీ బడుగు బలహీనర్గాల కోసం పనిచేసే పార్టీ అని చెప్పుకునే బీఎస్పీ పార్టీ ఎస్సీ సామాజిక వర్గంలోని ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని, బీఎస్పీ పార్టీకి మాదిగ మాదిగ ఉప కులాలపైన వున్న కపట ప్రేమ బహిర్గతం అయిందనిఈ వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్ట్ తీర్పును అన్ని పార్టీలు సమర్థించాయని ఈ సందర్భంగా తెలిపారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో లక్ష పుష్పార్చన,సామూహిక కుంకుమార్చన

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలోశ్రావణమాసం పురస్కరించుకొని లక్ష పుష్పార్చన మరియు సామూహిక కుంకుమార్చన అత్యంత వైభవోపేతంగా వివిధ రకాల 21 రకాల పూలతో ఘనంగా నిర్వహించారు.అనంతరం అన్నప్రసాద వినియోగ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది.అనేక మంది భక్తులు అమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజించి దర్శించుకున్నారు.వాసవి మాత ట్రస్ట్ యొక్క నూతన భవనం గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు పజ్జూరి గోపయ్య, బుద్ధ రమేష్, పజ్జూరి లక్ష్మీ నరసయ్య,మహంకాళి హరిశ్చంద్ర గుప్తా,బిజ్జాల నవీన్ కుమార్,జైన రమేష్,అయిత శ్రీనివాస్,అరుగుల శ్రీనివాస్,రామిని రాజేశ్వర్, పుల్లూరి శ్రీనివాస్,పజ్జూరి జయహరి,గట్టు వెంకటేశ్వర్లు,యాంసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో పాడి ఆవు మృతి

మన సాక్షి గొంతుక న్యూస్

మహమ్మదాబాద్ ఆగస్టు 21



మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంలో

విద్యుత్ షాక్ తగిలి పాడి ఆవుమృతి చెందిన ఘటన మహమ్మదాబాద్ మండలంలో బుధవారం చోటు చేసుకుంది వివరాల్లోకెళితే మహమ్మదాబాద్ మండలం

చౌదర్ పల్లి గ్రామ పంచాయతీ లోని గుంగ్యనాయక్ తండా కి చెందిన బీమ్లా తన వ్యవసాయ పొలం దగ్గర బుధవారం నాడు ఉదయం తన పాడి ఆవుకు పాలు తీసిన తర్వాత మేతకు వదలగా మేత మేస్తూ పక్కనే ఉన్న పొలంలోని బోరు మోటర్ స్టార్టర్ దగ్గర వైరుకు తగిలి షాక్ కొట్టడంతో అక్కడికక్కడే కిందపడి చనిపోయిందని బాధిత రైతుతెలిపాడు. తన ఆవు పాలను అమ్మి కుటుంబాన్ని పోషించుకుంటున్నానని బాధిత రైతు తెలిపాడు. పాడిఆవు మృతి చెందడంతో రైతు దిక్కు తోచని స్థితిలో పడ్డాడు సుమారు 85 వేల విలువచేసే పాడి ఆవు చనిపోవడంతో ప్రభుత్వపరంగాతమను ఆదుకోవాలని రైతు గ్రామస్తులు కోరారు.

# ఆర్థిక సహాయం అందజేత

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:

మండలం లోని పెంబర్తి గ్రామానికి చెందిన సంకటి రామ్మూర్తి గారు పరమపదించగా బాధిత కుటుంబ సభ్యులను యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవుల ప్రశాంత్ రెడ్డి బుధవారం పరామర్శించి వారి కుటుంబానికి రూపాయలు 5000 ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో నీర్మాల రత్నం,సంకటి ఎల్లయ్య, కంతిరి రాజు,శాగ శివయ్య,సంకటి రమేష్,శివ,ఎల్లయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ నుండి సొంత గూటికి చేరిన మాజీ జడ్పీటీసీ కరునసాగర్ రావు

-40 సంవత్సరాల రాజకీయంలో మచ్చలేని నాయకుడిగా గుర్తింపు.

మన సాక్షి గొంతుక, ఆగస్ట్ 21. (చెన్నూర్)



మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణానికి చెందిన మాజీ జడ్పీటీసీ కరునసాగర్ రావ్ బుధవారం రోజున చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కరునసగర్ రావ్ మాట్లాడుతూ తన తండ్రిగారైన బెల్లంకొండ జగన్నాథరావు కాకా వెంకటస్వామి కుటుంబానికి మంచి సాన్నిహిత్యం ఉండేదని, అప్పటినుండి మా కుటుంబం వెంకటస్వామి కుటుంబం కాంగ్రెస్ పార్టీతోనే రాజకీయ ప్రస్థానం మొదలైందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో సర్పంచి నుండి జడ్పీటీసీ వరకు పదవులు చేపట్టానని నిస్వార్థంగా ప్రజలకు అనేక సేవలు చేశానని, 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎటువంటి అవినీతికి పాల్పడలేదని ప్రజలకు సేవచేయడమే అదృష్టంగా భావించె వాడినని తెలిపారు. కొన్ని రాజకీయ పరిణామాల దృష్ట్యా బీఆర్ఎస్ లో చేరానన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో సొంత ఇంటికి చేరినట్లు ఉందని పేర్కొన్నారు. వీరితో పాటు ముగ్గురు మాజీ సర్పంచులు, ఆస్నాద్ ఉపసర్పంచ్ నస్కురి శ్రీనివాస్ చాకేపల్లి, ఒత్కులపల్లి, గంగారం, పొన్నారం, బాబురావుపెట్, సుద్దాల, సోమన్ పల్లి,నాగపూర్. గ్రామాల వార్డు మెంబర్లు 200 మంది కార్యకర్తలు పార్టీలో చేరారు.

# జిల్లాలో సిటీ స్కాన్ ఏర్పాటు చేయకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేస్తా

జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



జనగామ పట్టణంలోని స్థానిక ఏరియా ఆసుపత్రిలోని పేద ప్రజలకు సిటీ స్కాన్ సేవలను ఏర్పాటు చేయకుంటే ఆమరణ నిరాహార దీక్ష కు సిద్ధం అని జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ అన్నారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ జనగామ జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రి కి మూడు నియోజకవర్గాల నుండి నిరుపేద ప్రజలు అనారోగ్యం నుండి ఆరోగ్యవంతులు కావడం కోసం వస్తుంటారు.ఇక్కడ సిటీ స్కానింగ్ సౌకర్యం లేక ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లకు పంపిస్తూ రోగులను ఇబ్బందుల పాలు చేస్తున్నారన్నారు.స్థానిక ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ కి అనేకసార్లు వినతి ఇవ్వడం జరిగింది.అలాగే నిరసన కార్యక్రమాలు చేపట్టడం కూడా జరిగింది.ఎంత చెప్పినా సిటి స్కానింగ్ ఆచరణ లోకి రావడం లేదని,ఇప్పటికైనా జనగామ జిల్లా కలెక్టర్ జనగామ ఎమ్మెల్యే,తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వెంటనే స్పందించి ఏరియా ఆసుపత్రిలో సిటి స్కానింగ్ సేవలు అందించాలి.లేనిపక్షంలో పేద ప్రజల కోసం రోగుల కోసం జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ అను నేను ఆమరణ నిరాహార దీక్ష కు సిద్ధం అని అన్నారు.ప్రభుత్వానికి ఎన్నోసార్లు విన్నవించాం.ఎన్నోసార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగింది.గత 5 సంవత్సరాల నుండి జనగామ జిల్లా ఆసుపత్రిలో సిటీ స్కానింగ్ సేవలు జరగడం లేదు అనే విషయాన్ని,అధికారులు గ్రహించాలని,ఇకనైనా అధికారులు చొరవ తీసుకుని సిటి స్కాన్ సేవలు ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తున్నానన్నారు.

# ఉత్తమ అధ్యాపకునికి సన్మానం

కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ టౌన్:



పట్టణంలోని స్థానిక ధర్మ కంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు పని చేస్తున్న మహ్మద్ అఫ్జల్(ఆటోమొబైల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నీషియన్) అధ్యాపకులకు ఇటీవల జనగామ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అధ్యాపకునిగా ప్రశంసా పత్రం,సన్మానం పొందిన సందర్భంగా బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహమ్మద్ అఫ్జాల్ సార్ ని కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి సన్మానం చేశారు.ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుతున్న ఈ కళాశాలలో తోటి అధ్యాపకులు కూడా ఉత్తమ సేవలు అందించి రాబోయే కాలంలో ఎక్కువ సంఖ్యలో ఉత్తమ అధ్యాపకులు కావాలని కోరారు.విద్యార్థులు అధ్యాపకుల బోధనలు ఉపయోగించుకోవాలని సూచించారు.ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన అఫ్జల్ సార్ ని సన్మానం చేసుకోవడం చాలా సంతోషం అని కళాశాల స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ వస్కుల శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకుల,అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

మన సాక్షి గొంతుక ప్రతినిధి /బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామంలో తాడిచెట్టు డేవిడ్ (54) అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పి అంతక్రియలకు గాను 5000 ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన శివకుమార్ గౌడ్ ఆర్థిక సాయం అందించినందుకు గాను శివకుమార్ కి డేవిడ్ గారి కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మల్గ సిద్ధిరాములు చెవిటి శ్రీకాంత్ ఉప్పరి రఘుపతి సత్తయ్య యాదగిరి తాడిచెట్టు భాస్కర్ తాడిచెట్టు సుధాకర్ చెవిటి రామయ్య మల్ల నాగులు కొమ్ము ఐలయ్య జగతి ఓరుగంటి ఐలయ్య బిక్షపతి తదితరులు పాల్గొన్నారు